# కర్నూలు | నంద్యాల వార్త

14 జూలై 2025 | సోమవారం | పేజీలు 4


## పరవళ్లు తోక్కుతున్న.. గంగమ్మ

**: 1 క్రస్ట్‌గేటు గుండా కొనసాగుతున్న నీటివిడుదల**

**శ్రీశైలంప్రాజెక్టు,జులై13,ప్రభాతావార్త**

శ్రీశైలం జలశయం వద్ద గంగమ్మ పరవళ్లు త్రోక్కుతుంది.జలశయం గేట్ల నుండి ఎగిసిపడుతూ బిరబిరా తిరుగుతూ ముందుకు దూసుకుపోతుంది.సాగిపోతూ కృష్ణమ్మ తన వంపుసోంపులతో పర్యాటకులను పలకరిస్తుంది.రివ్వున ఎగిసిపడుతున్న సుందర దృష్యంను యాత్రికులు తిలకిస్తు సందడి చెస్తున్నారు.అత్యదిక క్యూసేక్కుల బారిగా వరద నీరు సాగర్‌కు సాగిపోతుంది.శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసేక్కుల నీరు వచ్చిచేరడంతో జలశయం ఇంజనీర్లు నీటిని ఎప్పట కప్పుడు సాగనంపుతున్నారు.కేవలం గరిష్టస్థాయి నీటినిల్వలు మాత్రమే నిల్వ ఉంచుకుంటూ అదనపు నీటిని దిగువకు తరలిస్తున్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం కుడి,ఎడమగట్టు రెండు



జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి ముమ్మరంగా చేయడం జరుగుతుంది.గడచిన ఇరవై నాలుగు గంటల్లో కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో 17.414 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగింది.అదే విదంగా ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 17.721 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేయడం జరిగింది.నీలం సాగర్ డ్యాంలో కృష్ణమ్మ ఉప్పోంగుతుంది. బారిగా వరద నీటితో జలకళను సంతరించుకుంది.శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద నీటి ఉధృతి పెరగడంతో జలశయం 01 రెడియల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 27,295 క్యూసేక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఒక్క క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా కుడిగట్టు జలవిద్యుత్ కే ంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 33,067 క్యూసేక్కుల నీరు,ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం నుండి 35,315 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 6823 క్యూసేక్కుల నీరు,విద్యుత్ ఉత్పత్తి గుండా 36,035 క్యూసేక్కులు,సుంకేసుల నుండి 30,728 క్యూసేక్కుల నీరు,మొత్తం 73,586 క్యూసేక్కుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి 883.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 206.0996 టియంసిలుగా నమొదు అయింది.

## భక్తుల తాకిడితో.. కిక్కిరిసిన శ్రీశైలక్షేత్రం

**శ్రీశైలంప్రాజెక్టు,జులై13,ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్ ్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల తాకిడితో కిక్కిరిసిపోయింది.శ్రీశైలం డ్యాం గేట్టను తేరవడంతో రద్ది రెట్టింపు అయింది.ఈక్రమంలోనే క్యూలైన్లన్ని సందండిని తలపించాయి.భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతు తీరారు.ఈక్రమంలోనే దర్శనం కోరకు గంటల తరబడి సమయం చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది.ఎక్కడ చూసిన భకు ్తలు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.



## ఈ రోడ్లు ఇంతే.. ఆదమరిచి ప్రయాణిస్తే.. ప్రాణాలు హరీ..!

- గుంతలమయంగా.. మారిన రోడ్లు
- ఏళ్లు గడుస్తున్నా రోడ్లు వేయని వైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**హాలహర్వి, జులై13, ప్రభాతవార్త;** అసలే గుంతలమయమైన రహదారులు. ఆపై భారీ వర్షాల నేపథ్యంలో రహదారులు దారుణంగా మారాయి. అడుగుకో గుంత... వాటిపై వెళ్తే నడుములు విరుగుతాయి. రాళ్లు తేలిన రహదారులు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలు కావాల్సిందే. ఈ రహదారుల్లో ప్రయాణంతో ఒళ్లు హూనమవుతుందని వాపోతున్న ప్రజలు. ఏళ్లు గడుస్తున్నా అధ్వానంగా మారిన రహదారులకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు.. ఇది హాలహర్వి మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల దుస్థితి. రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే..

మండలంలోని చింతకుంట నుంచి కొక్కరచేడు, బేవినహాల్, సాకిబండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తి స్థాయిలో అధ్వానంగా మారాయి. ఆ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుంది.





అడుగడుగునా మోకాలు లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఆదమరిచి ఈ రోడ్లపై ప్రయాణం చేస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందే. రోడ్లు ఛిద్రమై పదేళ్లు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలంలో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. రోడ్లు ఇలా అధ్వానంగా ఉండడంతో ఆ గ్రామాలకు అత్యవసర సమయంలో 108 వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిట్రవట్టి గ్రామం నుంచి విరుపాపురంకు వెళ్లే రోడ్డు, గూళ్యం నుంచి సిద్ధాపురం, బల్లూరు గ్రామాలకు వెళ్లే రోడ్లు పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



## కరువు జిల్లాను సస్యశ్యామలం చేస్తాం..

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కరువు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం సుంకేసుల గ్రామంలోని సుంకేసుల డ్యామ్ నుంచి కేసి కెనాల్ కి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తో కలిసి ఆయన నీటిని విడుదల చేసారు..ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్ట పడుతున్నారన్నారు... జిల్లాలో వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టుల నిర్మాణాలకు దాదాపు 4వేల కోట్లు రూపాయల నిధులను కేటాయిస్తూ మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని, ఆ రెండు ప్రాజెక్టుల తో పాటు గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించుకుంటే శ్యాశ్వతంగా సాగు, తాగు నీటి కష్టాలు తీరుతాయన్నారు...ఇక తుంగభద్ర జలాశయానికి చెందిన గేట్లు దెబ్బతినడంతో , వాటి మరమ్మతుల దృష్య రబిలో సాగు కు నీరు అందించలేమని, ఈ విషయాన్ని అధికారులు రైతులకు వివరించాలన్నారు..ఈ కార్యక్రమం లో డీ.ఈ ప్రసాద్ , గ్రామ సర్పంచ్ శ్రీరాములు టిడిపి నాయకులు పాల్గొన్నారు ..

## దేశం రాజకీయాల్లో.. కింగ్ మేకర్..!

- : శత్రు దుర్భేద్యంలో తిరుగులేని విష్ణు చక్రం.
- : కుటుంబ రాజకీయ నేపథ్యం లేకున్నా.. ఎదిగిననేత..!
- : అనుచరులకు అండగా..చత్రపతి

**జిల్లా రాజకీయాల్లో ఆయనొక విలక్షణమైన వ్యక్తి. ఏడు పదుల వయస్సులోనూ రాజకీయల్లో చలాకీ.. దశాబ్దాలుగ రాజకీయాల్లో ఆటు పోట్లను ఎదుర్కొని నిలబడిన వ్యక్తి ఫ్యాక్షన్ రాజకీయాలను ఎదుర్కొంటూనే ఎదిగిన వ్యక్తి ఆయన.. ఎటు వైపు మొగ్గితే అటే విజయం ప్రతి ఎన్నికల్లో అయన మద్దతు కోసం, పార్టీలో చేర్చుకోవటం కోసం అడగని రాజకీయ నాయకుడు, పార్టీ లేదంటే అతిశయక్తి కాదేమో..!**





**కర్నూలు జులై13,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు, కోడుమూరు నియోజక వర్గాల్లో ఆయనొక కింగ్ మేకర్, జిల్లా తెలుగు దేశం పార్టీ కీలక నేతల్లో ఆయన ఒకరిగా నిలిచారు. ఆయనే రాజకీయాల్లో ఎదురూరు ఎదురు లేని డి. విష్ణు వర్ధన్ రెడ్డి, ఇటీవల జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా పదవీ ప్రమాణం చేసిన డి విష్ణువర్ధన్ రెడ్డి గారికి సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన అన్ని రకాల రాజకీయాలను, రాజకీయ నాయకులను చూస్తునే ఎదిగారు కే డి సి సి బి చైర్మన్ గ అయిష్టంగానే ప్రమా ణ స్వీకారం చేశారని ఆయన అనుచరులు గుస గుస లాడుతున్నారు. ఇది అయన సీనియారిటికి, అనుభవానికి తగిన పదవి కాదని కొంత కాలం అలక పాన్పు ఎక్కారని ప్రచారం ఉంది. అయితే పార్టీ హైకమాండ్ ఆదేశాలను పాటించక పోతే , పార్టీలో ఉండే అంతర్గత శత్రువులు దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని భావించినట్లు వెలుస్తోంది. అందరి సమా చనలతో తనను తాను తగ్గించుకుని 106 ఏళ్ళ పై బడి సుధీర్ఘ చరిత్ర కలిగిన కె.డి.సి.డి.బి కి చైర్మన్ పీఠాన్ని అధిష్టించారు. వ్యవసాయదారులకు ప్రత్యక్షంగా సహాయం అందించే బ్యాంకుకు సారధి అయ్యారు. దాదాపు 70 ఏళ్ళ వయస్సులో తన 25 ఏళ్ళ వయస్సు నుండి రాజకీయల్లో పాల్గొంటూ వస్తున్నారు. ఎలాంటి కుటుంబ రాజకీయ నేపధ్యం లేక పోయినప్పటికి అంచెలంచెలుగా ఎదిగారు ఎదుగుతూ వచ్చారు , కర్నూలు , కోడుమూరు నియోజక వర్గాల్లో కింగ్ మేకర్ అయ్యారు . ఆయన ఏ పార్టీలు ఉన్నప్పటికీ వ్యక్తి గత ఇమేజ్ ను పెంచుకున్నారు. పేదలకు న్యాయం, బాదితులకు అండగా రాజకీయాలు నెరవుతున్నారు. ఫ్యాక్షన్ రాజకీయాల్లో దాడులు, ప్రతిదాడులు ఎదుర్కొన్నారు.కోట్ల, కె.ఈ వర్గాల మధ్య తన బలాన్ని బలగాన్ని గుర్తించేటట్లు ఎదిగారు. ప్రతి ఎన్నికల్లో ను ఆయన మద్దతు కోసం ప్రయత్నించి ఒక్కోసారి ఒక వర్గం విజయాన్ని అందుకున్నాయి. అది కర్నూలు నగరపాలక ఎన్నికలైనా,అసెంబ్లీ ఎన్నికలైనా, పార్లమెంటు ఎన్నికలైన విష్ణు మద్దతు కోసం తహతహ లాడారు. 1987 లో జరిగిన మండల వ్యవస్థకు మొదటి సారి ఎం.పి.పికి ప్రత్యక్షంగా జరిగిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఆయన ఎన్నికయ్యారు.


• వివరాలు 2లో


## సుండిపెంట బిసి గురుకులంలో సిపారస్సులకు.. పెద్ద పీట..!?

**: పరీక్షలు లేకుండానే విధ్యార్థుల చేరికలు..!**

**: నిబందనలు ఏమైనట్లు అయ్యావారు..?**

**శ్రీశైలంప్రాజెక్టు,జులై13,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట మహాత్మజ్యోతిభాపూలే ఏపి బిసి బాలుర గురుకులంలో సిపారస్సులకు పెద్ద పీట వేస్తున ్నట్లు పుకార్లు శికార్లు చేస్తున్నాయి.ఇవి పుకార్లేనా..? లేక చేరికలు వాస్తవమేనా..? పరీక్షలు లేకుండానే ఎడవ తరగతి విద్యార్థుల చేరికలు జరిగాయని ఆరోపణలు వెల్లువేత్తున్నాయి. విధ్యార్థుల చేరికలపై నిబంధనలు పాటిస్తున్న ప్రధానాచార్యులవారు ఈ చేరికలపై మరి మాటేంటో..? వెచి చూడాల్సి ఉంది.కూటమి ప్రభుత్వం నిబంధనలు పాటించాల్సిన అవసరం ఏంతైన పాటించాల్సిందేనని ఓ ప్రక్క చెబుతుంటే ఇక్కడ జరుగుతుందో ఏంటో ప్రశ్నర్థాకంగా ఉంది.ఈ చేరికలు బిసి సొసైటి గురుకలం ఉన్నాతాధికారులు సూచనల మేరకా..? ప్రముఖుల సిపారస్సులకా..? అన్నది వెలుగు చూడాల్సి ఉంది. ప్రధానాచార్యులవారు ఇంత సహసం చేసాడంటేనే ఇందులో ఎదో మతలబు ఉండకనే మానదు..? అయ్యావారు నిర్ణయం అంత సులువుగా ఉండదేమోనన్న నానుడి కూడా చర్చాగా జరుగుతుంది.ఇటివలి కాలంలో ఐదవ తరగతి విధ్యార్థుల చేరికలు జరగాలంటే నెరవాడలో జరిగే పరీక్షలకు హాజరు కావల్సిందేనని స్పష్టం చేసారు.ఈ ప్రకటనకు ముందే అయ్యావారు ఏకంగా పప్పులో కాలేసినంత పనిగా నిబంధనలకు నిలోదిలి క్రొత్త విధ్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నట్లు సహచర



సిబ్బందిలో గుసగుసలు వినబడుచున్నాయి.పరీక్షల్లో పాల్గొని ఉత్తిర్ణత సాదించిన వారేందరు చేరికలు అయ్యారు...?అన్న విషయం కూడా గోప్యంగా ఉంచినటు ్ల విశ్వసనీయ సమాచారం. ప్రదానాచార్యల వారు లోపాలకు తావులేకుండా, పారదర్శకతను పాటిస్తూ నిబందనలు అందరికి ఒకే విధంగా వర్తింపజేస్తే బాగుటుందని విధ్యార్థుల తల్లితండ్రులు కొరుతున్నారు.

## నాకు (తిక్క) లేస్తే..!

- అవినీతి ఎమ్మెల్యేల గుండెల్లో.. రైళ్లుపరుగెత్తిస్తున్న జిల్లా అధ్యక్షుడు
- జిల్లా అధ్యక్షపదవి నుంచి తోలగించేందుకు ప్రజాప్రతినిధులు కుట్రలు..?
- తప్పు చేస్తే సహించేది లేదంటున్న జిల్లా అధ్యక్షుడు
- అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యేలు..
- ఇంచార్జీల అవినీతి బాగోతం.. ఇంచార్జీ లను ఏర్పాటు చేసే దిశగా అడుగులు
- ఇప్పటికైనా మారుతారా..?

**కర్నూలు తెలుగుదేశం పార్టీలో ఏదో.. జరుగుతోంది. గత కొన్ని నెలల క్రితం టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కలకలంరేపాయి. ఇటీవల అంతర్గతంగా పార్టీలో జరుగుతున్న వ్యవహారా లపై టీడీపీ అధిష్ఠానం ఆరా తీస్తోంది. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా చెప్పుకునే వారు వ్యవహరిస్తున్న తీరు బాగోలేదంటూ ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.వైసీపీ హయాంలో టీడీపీ జెండా కోసం జైలుకు వెళ్లినోళ్లు.. రోడ్డుపై పోరాడినోళ్లు.. ఆర్థికంగా నష్టపోయినోళ్లు అక్కడే ఉన్నారు.. నిన్న మొన్న వచ్చిన వైసీపోళ్లు బాగుపడుతున్నారు.. వారికే పదవులు.. పనులు ఇస్తున్నారు.. ఇందు కోసమేనా యువనేత నారా లోకేశ పాదయాత్ర చేసింది.. ఇందుకోసమేనా.. అధినేత నారా చంద్రబాబు నాయుడు అవమానాలు భరించింది.. అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చింది..?**



**కర్నూలు ప్రతినిధి, జులై 13, ప్రభాతవార్త :** జిల్లాలో కొందరు షాడో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలుగా చెప్పుకునే వాళ్లు టీడీపీ జెండాలు మోసిన కార్యకర్తలు దగ్గర లక్షలకు పైగా లంచాలు తీసుకొని రేషన్ షాపుల డీలర్ షిప్పులు, ఉద్యోగ బదిలీలు, పదవులు కాంట్రాక్ట్ పనులు ఇస్తున్నారు... మన కార్యకర్తల దగ్గరే లంచం తీసుకుంటే వారినేమనాలి..? అంటూ గత కొన్ని నెలల క్రితం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తిక్కారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆయన మాట్లాడిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కర్నూలు జిల్లాలో ఏం జరుగుతోందంటూ టీడీపీ అధిష్ఠానం ఆరా తీసి నట్టు తెలిసింది. ఆ వ్యాఖ్యల్లో నిజమెంత.. అని సీఎంఒ(ముఖ్యమంత్రి కార్యాలయం) నుంచి నిఘా వర్గాలు (ఇంటిలిజెన్స్) ద్వారా కూడా సమాచారం సేకరించినట్లు సమాచారం. అదే క్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కర్నూలు జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. కర్నూలు జిల్లాలో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సమగ్ర వివరాలు ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరినట్లు సమాచారం. ఇదే అంశంపై ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి కూడా ఫోన్ చేసి సమాచారం అడిగినట్లు తెలిసింది. దీంతో కొంతమంది ఎమ్మెల్యేలకు, షాడో ఎమ్మెల్యే, ఇంచార్జీ ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాడు జిల్లా అధ్యక్షుడు. అవినీతి చిట్టాను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి అవినీతి ఎమ్మెల్యేల పక్కన పెట్టి ఇంచార్జీ లను ప్రకటించాలని పట్టు పట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా మొత్తం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా పత్తికొండ,అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించిన షాడో ఎమ్మెల్యే అవినీతి దందా పై ఫిర్యాదు చేసిన్నట్లు తెలుస్తోంది.అలాగే మంత్రాలయం ఆలూరు ఇంచార్జీలు అవినీతిపై అధిష్టానానికి మార్చాలని సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు మంత్రులతో కలసి జిల్లా అధ్యక్షుడు విమర్శలపై విసుగు చెంది ఆయనను పదవి నుంచి తోలగించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు సమాచారం. కొందరు సీనియర్ నాయకులు మాత్రం జిల్లా అధ్యక్షుడు పార్టీ భ్రష్టు పట్టకుండా చూస్తున్నాడని.. జిల్లాకు సరైన వ్యక్తి తిక్కారెడ్డే అంటూ...


• వివరాలు 2లో


## కోసిగి కొండల్లో.. శిలాయుగం నాటి సమాదులు..!?

**పురావస్తు శాఖ అధికారి సమాధుల సందర్శన..**



**కోసిగి, జూలై 13, ప్రభాతవార్త**

కోసిగి కొండల్లో ఒకటైన తిమ్మప్ప కొండల్లో రాతియుగం నాటి సమాధులున్నట్లు సమాచారం..కాగా వీటిని పరిశీలించేందుకై రాష్ట్ర పురావస్తు శాఖ అధికారిఆదివారం కోసిగికి రావడం జరిగింది..ఇదే బయట పడితే కోసిగిలో కూడా రాతియుగం నాటి ఆనవాళ్ల ఉన ్నట్లు, దీంతో కోసిగి ప్రాంతం కూడా చరిత్రల్లోకిఎక్కవచ్చని తెలుస్తోంది.. ఇక విషయానికొస్తే.. కోసిగికి చెందిన ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు ఆవుల రాఘవేంద్ర, మహిళ శక్తి కానిస్టేబుల్ నాగన్న,కోసిగి టీచర్ రాముడు, అలాగే ఈరన్న వీరు తిమ్మప్ప కొండలలో వీటిని గుర్తించారు.. ఈలాంటి సమాధులే ప్రసిద్ధ పర్యాటక క్షేత్రం హంపిలో ఉన ్నట్లుగుర్తించిన వారు వెంటనే పురావస్తు సాంకేతిక సహాయకులు మహేంద్రనాయుడుకు సమాచారం అందించారు..ఈ సమాచారం అందుకున్న మహేంద్రనాయుడు అనంతపురం రీజియన్ సహాయ సంచాలకులు స్వామినాయక్‌కు తెలియజేసారు.. వెంటనే ఆయన ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి దానిని పరిశీలించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసారు..వారి ఆదేశాల మేరకు మహేంద్రనాయుడు ఆదివారం కోసిగిలోని తిమ్మప్ప కొండకు వచ్చారు.. ఆయనతో పాటు పోలీసు నాగన్న, ఆవుల రాఘవేంద్ర, టీచర్ రాముడు, ఈరన్నలతో కలసి కొండపైకి వెళ్లి సమాధులున్న ప్రాంతాన్ని పరిశీలించారు..వీరి పరిశీలనలో...


2లో




# పాలకులు ఏవరైనా ప్రజలకు అవస్థలు తప్పవు..

- అన్నదాతల అప్పులు మాఫీచేస్తే ఆర్థిక సంక్షోభమట..
- బడా పారిశ్రామిక వేత్తలకు పంచిపెడితే రాలేదా..?
- సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గం సభ్యులు రామచంద్రయ్య





**బేతంచెర్ల, జూలై 13, ప్రభాతవార్తః**

దేశంలో రాష్ట్రంలో పాలకులు ఏవరైనా ప్రజలకు అవస్థలు తప్పవని అభివృద్ధికై ఉద్యమించేందుకు కమ్యూనిటస్టులతో కలిసి రావాలని సిపిఐ కేంద్రకార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడులు పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ మండల మహాసభ సందర్భంగా పాతబస్టాండ్‌లో మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏవైనా రాజకీయపార్టీలు ఉన్నాయంటే అది జాతీయ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలేనని వారన్నారు. మిగిలిన పార్టీలు వస్తున్నాయి కనుమరుగై పోతున్నాయన్నారు. ప్రస్తుత పాలకులు మతాల పేరుతో దేశంలో ప్రజల మధ్యచిచ్చుపెట్టి తరువాత అధికారాన్ని దండుకుంటున్నారన్నారు. అనంతరం ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చే ముందు స్వామినాధన్ కమిటీ సిఫారసులను అమలుచేసి రైతులను ఆదుకుంటామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చాక స్వామినాధన్ కమిటీ సిఫారసులను అమలుచేసి అన్నదాతల రుణమాఫీ చేస్తే దేశంలో ఆర్థిక సంక్షోభం వస్తుందని అప్పటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారన్నారు. కానీ బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రం బారీ రాయితీలు ఇచ్చి మోడీ ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందన్నారు. ఇలా ప్రతిది పెద్ద బడాబాబులకు అప్పగిస్తు ప్రపంచంలో తిరిగే దేశాల్లో భారత్ వెలిగిపోతుంది సబ్‌వికాస్ ఐ అంటూ నినాదాలు చేస్తున్నారు తప్ప పేదలకు ఒరిగింది ఏమి లేదన్నారు. దేశ సంపద పెరుగుతున్నది వాస్తవమేనని అయితే అది కేవలం 1శాతం ధనికుల చేతుల్లోకి వెళ్తుతుందని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయలేదంటూ చెప్పరానన్ని అపద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏజెండాలోని సూపర్ సిక్స్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. ఆలాగే స్థానిక ఎమ్మెల్యేలు రైతుల కష్టాలను, పేదల కష్టాలను పట్టించుకోవడం లేదని కేవలం పెద్ద పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీలకే చంద్రబాబు వేల ఎకరాల భూమిని కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించేందుకే సిపిఐ జాతీయ మహాసభలు జరగబోతున్నాయని వారన్నారు. కేవలం ప్రజల సమస్యలపై చర్చించే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీయేనని మిగిలిన పార్టీలు వాళ్ళ పార్టీల పండుగలుగా జరుపుకుంటాయని వారన్నారు. ప్రజలందరు ఈప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందుగా నంద్యాల రహదారిలోని శేషారెడ్డి కూడలి నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలీగా పాతబస్టాండ్ చేరుకున్నారు. అయా కార్యక్రమాల్లో కమ్యూనిస్టు నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తిరుమలేష్, దస్తగిరి, నాగరాజు, ఎర్రగుడి రాముడు, నరసింహులు, కోవెలకుంట్ల నాగరాజు, శివయ్య, ఉదయ్, గౌస్ మోద్దిన్ మహిళా నాయకురాలు మహాలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# జూటూరు గ్రామంలో పోలీసుల కార్డెన్‌సెర్చ్ అపరేషన్

- అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు -31 మద్యం బాటిళ్లు, 9 మోటార్ సైకిళ్ల స్వాధీనం

**పాములపాడు రూరల్, జూలై 13, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం జూటూరు గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. ఈ అపరేషన్‌లో గ్రామంలో నేరచరిత్ర గల వారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. పిక్కిలి ఈశ్వరయ్య ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 31 క్వాటర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఈశ్వరయ్యపై కేసు నమోదు చేశారు. ఎలాంటి పత్రాలు లేని 9 మోటార్‌సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి గొడవలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా శిక్షలుంటాయని తెలిపారు. వాహనదారులు, ద్విచక్రవాహనదారులుతప్పని సరిగా లైసెన్ కలిగి ఉండాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. పాములపాడు పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- మహిళలు ఆర్థికంగా రాణించాలి - రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ, జూలై13, ప్రభాతవార్త;**



మహిళలు ఆర్థికంగా రాణించాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో కుట్టుమిషనన్‌దినోత్సవం సందర్భంగా అక్షిత ఫౌండేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో కప్పట్రాళ్ల, జిల్లెడబుడకల గ్రామ పంచాయతీల్లోని పేద మహిళలకు సగం ధరలకే వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ చేతులమీదుగా వంద కుట్టు మిషన్లను అర్హులైన మహిళా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్షిత ఫౌండేషన్ వారు గ్రామాల్లో కుట్టుమిషన్ ట్రైనింగ్ ఏర్పాటు చేసి మహిళలకు నేర్పించి వారిలో ఆర్థిక స్వాలంబనకు కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షిత ఫౌండేషన్ వారు, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, పి.కోటకొండ మల్లెపల్లె రంగడు, గిడ్డయ్య పాల్గొన్నారు.

# దేశం రాజకీయాల్లో.. కింగ్ మేకర్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మొదటి మండలా ఆధ్యక్షుడిగ చరిత్ర సృష్టించారు కర్నూలులో ఖివిష్ణుసేనఖి తో విజృంభించారు. తనను నమ్ముకున్న వారికి, అనుచరులకు అండగా నిలిచి ఖిఛత్రపతిఖిగ గుర్తింపు తెచ్చుకున్నారు. ఎప్పుడు ఏసమస్య వచ్చిన పరిష్కారిస్తారు. ఏ ఆపది వచ్చిన అండగా నిలుస్తారు. తానే ముందు నిలబడ తారని విష్ణువర్ధన్ రెడ్డి కి పేరుంది. ప్రభుత్వంలో ఏ పని వున్న నేరుగా అధికారులతో మాట్లాడటం, పోలీసు కేసుల్లో అనుచరులకు అండగ నిలిచి ధైర్యాన్ని ఇవ్వటం విష్ణువర్ధన్ రెడ్డి నైజం.ఎన్నికల్లో కింగ్ కింగ్ మేకర్‌అది ఏ ఎన్నికయినా ప్రతి ఎన్నికల విష్ణ కింగ్ మేకర్ గ చక్రం తిప్పుతారనే ముద్ర పడిపోయింది.. గడచిన స్థానిక ఎన్నికల నుండి ఏడాది క్రితం జరిగిన పార్లమెంట్, అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో తన సత్తాచాటుకున్నారు. కర్నూలు పార్ల మెంట్, కోడుమూడు అసెంబ్లీ టిక్కెట్ల ను తన అనుచరులకు దక్కేట్లు చేసు కున్నారు. ఒక యంపిటీసీ సభ్యుడిని పార్లమెంట్ మెంబర్ గ, ఒక గ్రామ మహిళా సర్పంచు కుమా రిడిని శాసన సభ్యుడిగా గెలిపించుకుని తను కింగ్ మేకర్ నని నిరూపించుకున్నారు. కర్నూలు మండలం పంచలింగాలు ఎం.పి.టి.సి సభ్యులైన బస్తిపాటి నాగరాజు కు కర్నూలు పార్ల మెంట్ టి.డి.పి అభ్యర్థిగ టిక్కెట్ సాధించటంలో కీలక పాత్ర వహించారు. అలాగే ఇదే మండలంలో ని మహిళా గ్రామ సర్పంచు కుమారుడు దస్తగిరి ని కోడుమూరు టి డి పి పార్టీ అభ్యర్థిగ బరిలో నిలిపారు. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి 1. లక్షల మెజారిటీ తో గెలవడం విశేషం. అలాగే కోడుమూరు టి డి పి అభ్యర్థి అభ్యర్థి దస్తగిరి 23 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాలి. ఎంపీ అభ్యర్థి నాగరాజుకు కోడుమూరు ఎమ్మెల్యే మెజారిటి కంటే ఎక్కువ మెజారిటీ రావటం గమనార్హం. వైసిపి అధికారంలో..అయినా తగ్గేదేలా2019 లో ఆంధ్ర ప్రదేశ్ లో వై.సి.పి అధికారం చేపట్టింది. ఆతర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు దాదాపుగ ఏకపక్షంగ జరిగాయి. జడ్పీటి సి , ఎ.పి.టి.సి, సర్పంచు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానము దాదాపు ఎన్నికలకు దూరంగా జరిగింది. అయితే వై.సి.పి అధికారంలో ఉన్నప్పటికీ లెక్కచేయక విష్ణువర్ధన్ రెడ్డి తన అనుచ రులను ఇండిపెండెంట్లుగ నిలబెట్టి తన ధైర్య సాహసాలను చాటుకున్నారు. కర్నూలు , కో డుమూరు పరిధిరిలో దాదాపు 32 మందిని సర్పంచులు గా , ఎం.పి.టి.సి లు గా గెలిపించుకొని తన సత్తా చాటు కున్నారు. తన కుమారుడు రాజ వర్ధన్ రెడ్డి ని కర్నూలు ఎం.పి.పిగ చేశారు. అలాగే గుడూరు నగర పంచాయితీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖిబిఖి ఫారాలు ఇచ్చినా ఎవరు బరిలో నిలవలేదు. అయినా 25 కౌన్సిలర్ స్థానాల్లో తన అను చరులను 5 మందిని స్వతంత్ర అభ్య ర్థులుగ నిలిపి నలుగురిని గెలిపించు కోవటం విశేషం. ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఇకక ఎదురు లేదని నిరూపించుకున్నారు. అలా గే విష్ణువర్ధన్ రెడ్డికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు కుమారు డు రాజు వర్ధన్ రెడ్డి రోడ్డు ప్రమాధంలో అకాల మరణం పొందారు .పుత్రుని ఖిఆశయం నెరవేర్చిన విష్ణువిష్ణు వర్ధన్ రెడ్డి ఏకైక కుమారుడు, కర్నూలు మండల అధ్య క్షుడు డి. రాజవర్ధన్ రెడ్డి రోడ్డు ప్రం,ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఈ మరణం విష్ణువర్ధన్ రెడ్డి కి తీరని లోటు. ఇప్పటికీ కుమారుడి మరణం తట్టు కుంటే నీళ్ల సుడులు తియగుతాయి. కొడుకు పేరిట చేసే కార్య క్రమాలు తనకు సంతృప్తిని ఇస్తుంటాయని చెబుతుంటారు . అయితే కొడుకు చేపట్టిన ఉధ్యమాన్ని తండ్రిగా కొనసాగించి గొప్ప విజయాన్ని విష్ణువర్ధన్ రెడ్డి సాధించారు. ఈ విజయం కొడుకు ఆత్మకు శాంతినిస్తుందని ఆనందపడుతుంటారు. వైసిపి ప్రభుత్వ హయాంలో . కర్నూలు శివారువలో ని బి. తాండ్రపాడు గంగమ్మ చెరువును ఆక్రమించి రియల్ ఎస్టేట్ కుట్ర పన్నారు. 53.86 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గంగమ్మ చెరువు వై.సి.పి నేతలు మింగేసేందుకు ప్రయత్నించారు. ఆప్పట్ల ఎం.పి.పిగా ఉన్న డి.రాజ వర్ధన్ రెడ్డి వ్యతిరేకించారు . ఆంతే కాకుండా మద్రాసులోని గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు వేసి పోరాడుతు వచ్చారు. ఇంతలోగా అయన మృతి చెందారు . కొడుకు చేసిన కేసుళ్ళ విష్ణువర్ధన్ రె డ్డి ఇంప్లీడ్ కొనసాగించి విజయం సాధించారు. వై సి పి నేతలు ఆక్ర మించిన 12 ఎకరాలను తొలగించి " పర్యావరణాన్ని కాపాడాలని మదాసు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఈ విజయం పట్ల కె.డి.సి.సి.బి బ్యాంకు చైర్మన్ డి. విష్ణు వర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# నాకు (తిక్క) లేస్తే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అభినందిస్తున్నారు. అధిష్ఠానం కూడా స్పందించి ఇలాంటి వ్యక్తులకు పూర్తి స్థాయిలో (పవర్) ఇస్తే పార్టీని సుపరిపాలన దిశగా తీర్చి దిద్దే అవకాశం మెండుగా ఉందని టిడిపి సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. ఆ మాటల్లో తప్పేముంది..? టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి చేసిన వ్యాఖ్యలపై కొందరు ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తే.. నిరాధరణకు గురైన సీనియర్ నాయకులు, కార్యకర్తలు"ఆ మాటల్లో తప్పేముంది., అంటున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులపై ప్రతిపక్ష పార్టీల నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం సహజం. అధికార పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షుడే తమ పార్టీలో కొందరు కార్యకర్తలతోనే లంచాలు తీసుకోవడం ఏమిటి..? అంటూ ప్రశ్నించడం కలకలం రేపుతోంది. తిక్కారెడ్డి వ్యాఖ్యలపై కొందరు ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏ ఎమ్మెల్యే అయినా, ఇన్‌చార్జి అయినా అవినీతి అక్రమాలకు పాల్పడితే జిల్లా అధ్యక్షుడిగా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లవచ్చని, ఇలా బహిరంగంగా మాట్లాడడం పార్టీకి నష్టం కాదా..? అంటూ ప్రశ్నించినట్లు సమాచారం. అయితే తిక్కారెడ్డి వ్యాఖ్యలను మాత్రం ఏఒక్కరూ బహిరంగంగా ఖండించకపోవడం కొసమెరుపు. ఐదేళ్ల కాలంలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలను ఎదురొడ్డి రోడ్లపై పోరాడడమే కాకుండా అక్రమ కేసులు ఎదుర్కొని టీడీపీ అధికారంలోకి రావాలని, అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని, తీవ్రంగా కష్టపడి.. అధికారం వచ్చాక ఎమ్మెల్యేలు నిరాదరణకు గురైన సీనియర్ నాయకులు, కార్యకర్తలు కొందరు తిక్కారెడ్డి వాఖ్యల్లో తప్పులేదని. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జిలు మారాలని, కష్టకాలంలో పార్టీ జెండా భుజాన మోసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, పనులు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా మారుతారా..?ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ మార్గాలు ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు.. ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదంటూ పిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. ధనాపేక్షతతో ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు ఎమ్మెల్యేల స్థానంలో ఇతరులు పెత్తనం చెలాయిస్తూ షాడో ఎమ్మెల్యేలుగా మారారనే ఫిర్యాదులు అధిష్టానానికి వెళ్లాయని సమాచారం. ఎర్రమట్టి, మద్యం, ఉద్యోగుల బదిలీల్లో నాటి వైసీపీ ఎమ్మెల్యేలకు ఏమాత్రం తీసుపోరని, ఇలాగే కొనసాగితే పార్టీకి తీవ్ర నష్టం తప్పదనే సంకేతాలు నిఘా వర్గాలు ప్రభుత్వానికి ఇచ్చినట్లు విశ్వాసనీయంగా తెలుస్తోంది. ఈ నివేదికలు ఆధారంగా పని తీరు బాగా లేకపోయినా, మారకపోయినా గుడ్బై చెప్పేస్తానని అదినేత చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఇంచార్జీలు మారుతారా..? లేదో..? అన్నది వేచిచూడాల్సిందే మరి.

# కోసిగి కొండల్లో.. శిలాయుగం నాటి సమాదులు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆసమాధులను బృహత్ రాతియుగం కాలం నాటి సమాధులుగా గుర్తించడమైనది వారు తెలిపారు.. సుమారు కిలోమీటర్ రేడియస్ పరిధిలో డాల్మెన్, సిస్ట్‌సమాధులుగా గుర్తించి ఇవి పూర్వ సామాన్య కాలం అంటే క్రీస్తు పూర్వం 1000-600 కాలంకు చెందినవిగా ఉన్నట్లు భావించారు.. అనంతరం రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలల శాఖ అధికారి మహేంద్రనాయుడు మాట్లాడుతూ తిమ్మప్ప కొండలలో ఉన్న సమాధులు పురావస్తు పరంగా అత్యంత ప్రాధాన్యతకలిగినవన్నారు.. చారిత్రక స్పృహ లేకపోవడంతో కొన్ని ధ్వంసం అయ్యాయని, మిగిలిన వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందననా న్నరు..ఈ అపురూపమైన వాటిని నివేధిక ద్వారా పై అధికారులకు నివేధించి వారి ఆదేశాలతో వీటిని సంరక్షణ దిశగా తగు చర్యలు తీసుకుంటామనా న్నరు.. ముఖ్యంగాచారిత్రక ఆనవాళ్లను చెరిపేయకుండా వాటిని కాపాడాలని కోసిగి ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు..

# అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు

**మహానంది, జూలై 13, ప్రభాతవార్తః**

ప్రభుత్వం అమలు చేసిన పథకాలు అర్హులైన వారందరికి అందేలా చేస్తామని శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త కెసికెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు ఆదివారంమహానందిలోని ఈశ్వర్‌నగర్, పార్వతిపురం కాలనీల్లో సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఇటీవల అటవీశాఖ అధికారులు షాపులు ఏర్పాటుకు అడ్డంకులు చెప్పిన ప్రాంతాన్ని పరిశీలించిన బన్నూరు రామలింగారెడ్డి అటవీశాఖ అధికారులతో మాట్లాడతామని ఇబ్బందిలేకుండా చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మహానంది టిడిపి నాయకులు మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టిమల్లిఖార్జునరావు, తెలుగు యువత మండలాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, ఉమాదేవి, సరోజ, లక్ష్మినారాయణ యాదవ్, తెల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# పట్టణం చుట్టు సీసీ నిఘా నేత్రాలతో పోలీసు సేవలు

**ఆత్మకూరు, జూలై13, ప్రభాతవార్త:**



పోలీసు శాఖలో సాదారణ బదిలీలలో భాగంగా బాధ్యతలు చేపట్టి శాంతి భద్రతాలపై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసే ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విదంగా నేను ఉన్నాను అంటూ ప్రజలకు, ఫిర్యాదు దారులకు భరోసా కల్పిస్తూ పెండింగ్‌లో మరుగునపడ్డా పాతకేసులను పరిష్కార మార్గం చూపే విదంగా ప్రజలకు పోలీసు సేవలను విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఆ అధికారి ఎవరు ఎందుకు ప్రజలకు, కుటుంబాలకు అందరికి పోలీసుశాఖలో మంచిసేవలు అందిస్తున్నారు. ఒకవైపు జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఆర్.రామాంజి నాయక్ ఆదేశాలను పాటిస్తూ శాంతి భద్రతాలకు విఘాతం కల్పించే వారిపై ఉక్కుపాదం మోపి అప్పులబాధతో ఊర్లు వదిలివేసి వెళ్లిపోయిన పాత కేసులను సహితం వదలడం లేదు. పట్టణానికి చెందిన బొల్లురాముడు వడ్లపేటలో నివాసం ఉండే వ్యక్తి 2024 సంవత్సరంలో క్రైమ్ నెంబర్ 151 కేసు పెండింగ్‌లో ఉండడంతో ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని హైద్రబాద్ మహనగరంలోని పంజాగుట్టు పోలీసు స్టేషన్ సనత్‌నగర్ చుట్టుపక్కల పోలీసు స్టేషన్‌లో సీసీ కెమెరాల ద్వారా బొల్లు రాముడును గుర్తించి ఓ పెట్రోలు బంకులో పనిచేస్తున్న అతని విచారించి అతని పోన్ నెంబరు ఆధారంగా లోకేషన్ సహాయంతో అతని ఇంటి వద్దకు వెళ్లి పోలీసులు పట్టుకున్నారు. ఆత్మకూరు పోలీసు స్టేషన్‌కు తీసుకోని వచ్చి అతని బార్య బంధువులకు అప్పగించడంపై పలువురు ప్రజలు హర్శం వ్యక్తం చేశారు. గత కొన్ని సంత్సరాల నుంచి నల్లకాల్వ గ్రామానికి చెందిన మహిళ భర్తను వదిలి రెండో పెళ్లి చేసుకోని సహజీవనం చేస్తున్న ఆ మహిళ కేసును సేదించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత కొన్ని నెలల నుంచి ఓ చెంచు గూడెంకు చెందిన మహిళ ఆచూకి కనిపించకపోవడంతో ఆ మహిళను కనుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. రోడ్లపై చిన్నపిల్లలు, ఇళ్లు కనుకోలేక వెళ్లిపోతున్న వారిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే విదంగా పోలీసులు సేవలు చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అపద్బందవుడులా ఉంటూ పెండింగ్‌లో ఉన్న పాత కేసులకు పరిష్కార మార్గం చూపే విదంగా పోలీసు సేవలు చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రజలు సబైర్ నేరాల పట్ల పోక్సోచట్టం, చైల్డ్ మ్యారేజి, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రతలు పాటించే విదంగా పట్టణంలో సీసీ నిఘా నేత్రాల ఏర్పాటు చేసి శక్తియాప్ వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు, ఫిర్యాదు దారులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసుశాఖలో ఆత్మకూరు చుట్టు దాదాపు 80కిపైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి శాంతి భద్రతలపై పోలీసుశాఖలో ఉన్నత సేవలు అందించే దిశగా సిఐ రాము దూసుకెళ్తున్నారు.

# సత్ప్రవర్తనతో మెలగండి

- చెడుదారిలో వెళ్తే చర్యలు తప్పవు - హెచ్చరించిన ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు

**ఆదోనిలీగల్, జూలై13, ప్రభాతవార్త;**



చెడు నడత కలిగిన వారు సత్ప్రవర్తనతో మెలగాలని, చెడుదారిలో వెళ్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు హెచ్చరించారు. ఆదివారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో చెడు నడత, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని, మంచి జీవనాన్ని గడపాలన్నారు. ఎటువంటి క్రిమినల్ కేసుల్లోకా రావొద్దని, సమాజంలో మంచిగా బతుకుతూ ఇతరుల పట్ల సోదరభావం కలిగి ప్రశాంతంగా జీవించాలని సూచించారు.

# బి తాడిపత్రి గ్రామంలో ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా

**కొలిమిగుండ్ల, జూలై 13, ప్రభాతవార్తః** బి తాడిపత్రి గ్రామంలో తాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అండదండలతో గ్రామంలోని ప్రజలకు తాగునీటిని ట్యాంకరు మరియు ట్రాక్టర్ ద్వారా నీటిని ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేసినందుకు గ్రామంలోని ప్రజలు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# రైతుసేవా కేంద్రాలలో అందుబాటులోకి యూరియా

- పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్
- పంట భీమా తుది గడువు జులై15. పంటల భీమాను రైతులు నమోదు చేసుకోండి -ఏఓ అక్బర్‌బాష.



**వెల్దుర్తి, జులై13, ప్రభాతవార్త :** మండలలోని అన్ని రైతుసేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మల్లెపల్లి, బింగిదొడ్డి, వెల్దుర్తి గ్రామాలలో అవసరమైన రైతులకు ఆదివారం మండల వ్యవ సాయాధికారి(ఏఓ) అక్బర్‌బాష అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా సాగు విస్తీర్ణానికి కావాల్సిన యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేద్నారు. వెల్దుర్తి, మల్లెపల్లి, బింగిదొడ్డి, లోఈ్మనగరం, గోవర్ధనగిరి, కలుగోట్ల గ్రామాల్లో ఒక్కో గ్రామంలో దాదాపు 300 బస్తాలు అందుబాటులో రైతుసేవా కేంద్రాలలో ఉంచామన్నారు. యూరియా అవసరమైన రైతులు రైతుసేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అక్బర్‌బాష, రైతుసేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రైతులు పంటల భీమా నమోదు చేసుకోవాలని ఈ నెల15 తుదిగడువు ఉందని మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాష తెలిపారు. వేరుశనగ, పత్తిపంటలకు వాతావరణ ఆధారిత భీమా పథకం, వేరుశనగ పంటకు రైతు చెల్లించవలసిన ప్రీమియం ఎకరానికి రూ.560, ప్రత్తిపంటకు ప్రీమియం ఎకరానికి రూ.2వేలు ఉందని ఏఓ అన్నారు. పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకొనే రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్‌సి), పోస్టఆఫీస్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

# గల్లంతైన యువకుల మృతదేహాలు లభ్యం

- మూడు మృతదేహాలు వెలికితీత - డీయస్పీ ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో వెలికితీత

**మంత్రాలయం, జూలై13, ప్రభాతవార్త;**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శనివారం తుంగబద్ర నదిలో ముగ్గురు యువకులు గల్లంతైన ఘటనలో ఆదివారం మూడు మృతదేహాలు లభ్యమయ్యాయి. డీఎస్పీ ఉపేంద్రబాబు, సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, సీఐ రామాంజనేయులు, ఎస్ఐ శివాంజల్, సర్పంచ్ భీమయ్య గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా యువకులు గల్లంతు అయిన స్థలంలోనే సచిన్, ప్రమోద్, అజిత్ మృతదేహాలను వెలికితీశారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందం, గజ ఈతగాళ్లతో గాలింపు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# టిడిపితోనే సుపరిపాలన సాధ్యం

- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**కొత్తపల్లె, జూలై 13, ప్రభాతవార్తః**



టిడిపితోనే సుపరి పాలన సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన ఆదివారం కొత్తపల్లె మండలంలోని నందికుంట గ్రామంలో గ్రామ నాయకుడు జహురుల్లా ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులకు నాంది పలికిందన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిలోపే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే దక్కిందన్నారు. పార్టీ అదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలుచేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లింగస్వామి గౌడ్, మల్లారెడ్డి, అమర్నాధ్ యాదవ్, క్లస్టర్ బూత్ ఇంచార్జిలు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయరాదు..

- బీడి, సిగరెట్లు, పొగాకు పదార్థాలు విక్రయించరాదు..
- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కోసిగి ఎస్ఐ హనుమంత్‌రెడ్డి..

**కోసిగి, జూలై 13, ప్రభాతవార్త**



బహిరంగ ప్రదేశాల్లో పొగాకు పదార్థాలైన బీడీ, సిగరేట్లను కాల్చడంతో పాటు వాటిని విక్రయించరాదని ఎస్ఐ హనుమంత్‌రెడ్డి అన్నారు. ఆదివారంకోసిగి బస్టాండ్‌లోని ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ జిలా్ల ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తరు వ్వల మేరకుగ్రామాల్లో ఎక్కడ కూడ మత్తు పదార్థాలు, పొగాకు సంబందించిన వస్తువులను వాడరాదన్నారు, ముఖ్యంగా ప్రజలకు సైజరు క్రైమ్, రహదారిభద్రదతపై నియమనిబంధనలు పాఠశాలలకు, కాలేజీలకు సుమారు 100 గజాల దూరంలో ఈ వస్తువులను విక్రయించరాదన్నారు.. దీనిపై కోట్పాచట్టం ప్రకారం కేసులను నమోదు చేయడం జరుగుతుందనా న్నరు.. ఇక బాల్య వివాహాలు, మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల గురించిబలవన్మారణాలుపై అవగాహన కల్పించారు.. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఈలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. ఎక్కడైన బహిరంగంగా అసాంఘీక కలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలనా న్నరు.. సిఐ నెంబరు9121101155, ఎస్ఐ హనుమంత్ రెడ్డి సెల్ నెంబరు:9121101154లకు తెలుపగలరని వివరించారు.

# థైరాయిడ్ పై ప్రాదేశిక శిక్షణా సమావేశం

**కర్నూల్ హాస్పిటల్, జూలై 12, ప్రభాతవార్త:**



డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శాస్త్ర విశ్వవిద్యాలయం, విజయవాడ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాల వారి ప్రతి విభాగం సంవత్సరానికి నాలుగు సార్లు శిక్షణా సమావేశాలు (సిఎమ్ఈలు) నిర్వహించాల్సిందిగా నిర్ణయించబడింది. ఈ క్రమంలో 2050ఏ జోన్ కు చెందిన వైద్య కళాశాలల సమాఖ్యలో భాగంగా జూలై 13న కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో థైరాయిడ్ వ్యాధులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ పి.హరిచరణ్ నేతృత్వంలో నిర్వహించారు. ఇందులో కర్నూలు, అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలు, నంద్యాల మిరియం విశ్వభారతి మెడికల్ కాలేజ్ మరియు వెంకటా మెడికల్ కాలేజ్ నుండి పీజీ విద్యార్థులు మరియు వైద్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, జోన్ సమన్వయాధికారి డాక్టర్ సాయి సుధీర్, పరిశీలకురాలు డాక్టర్ విశాల మరియు శిక్షణా సమన్వయకర్త డాక్టర్ మాధవి శ్యామల్ హాజరై ప్రసంగించారు. వైద్య విద్యార్థులు, యువ వైద్యుల నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ సిఎమ్ఈలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా థైరాయిడ్ వ్యాధులపై ఈ సమావేశంలో నూతన వైద్యపద్ధతులు, శస్త్రచికిత్సా మార్గాలు, రోగి నిర్వహణ ప్రక్రియలపై ప్రాక్టికల్ అవగాహన ఇచ్చారు. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు భవిష్యత్ వైద్యుల చికిత్సా నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగకరమవుతాయని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

# శ్రీచౌడేశ్వరీ దేవస్థాన అభివృద్ధికి రూ.25 వేలు విరాళం

**బనగానపల్లె, జూలై 13, ప్రభాతవార్తః**



మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి ప్రొద్దుటూరు వాస్తవ్యలు పుల్లగూర మల్లి ఖార్జున ధర్మపత్ని నాగేశ్వరీ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభి వృద్ధికి రూ.25 వేలు చందాను డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక పండితులకు అంద జేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# క్రిష్ణగిరి మోడల్‌స్కూల్‌కు వెళ్లేందుకు బస్సును వేయించండి

- తెదేపా నాయకులకు విద్యార్థుల తల్లితండ్రుల వినతి..

**వెల్దుర్తి, జులై13, ప్రభాతవార్త :**

క్రిష్ణగిరి మోడల్‌స్కూల్‌కు ప్రతిరోజు వెల్దుర్తి నుంచి దాదాపు 150 మంది దాకా విద్యార్థినీ, విద్యార్థులు ఆటోలలో వెళ్తున్నారన్నారు. గత రెండు సంవత్సరాలుగా బస్సులు తిరగక ఆటోలలో టాపుపై పరిమితికి మించి వెళ్తున్నారన్నారు. నిత్యం తల్లితండ్రులు తమ పిల్లలు సురక్షితంగా చదువుకొనేందుకు వెళ్లి తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అయితే ప్రమాదాలు చెప్పి రావని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై తల్లితండ్రులు వెల్దుర్తి పట్టణంలోని తెదేపా నాయకులు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, టి.ఇ.బలరాంగౌడ్‌ను, వెల్దుర్తి సొసైటీ ఛైర్మెన్ బొమ్మనరమాకాంత్‌రెడ్డిని కలిశారు. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లికి వెళ్లి జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడును సైతం కలిసి వినతిపత్రాలు అందించారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును ఒప్పించి విద్యార్థుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్సును వెల్దుర్తి నుంచి క్రిష్ణగిరికి నడిపేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బస్సు సర్వీసు తిరిగేలా ఎమ్మెల్యేతో మాట్లాడతామని నాయకులు వారికి హామీ ఇచ్చారు.

# సిపిఐ నూతన కమిటీలు ఎన్నిక

**పత్తికొండ, జూలై 13, ప్రభాతవార్త:**



ఈ నెల 12న పత్తికొండలో జరిగిన సిపిఐ 14వ నియోజకవర్గ మమాఆసభల సంధర్భంగా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. పత్తికొండ మండల కార్యదర్శిగా యు.కారుమంచి, మండల సహాయ కార్యదర్శులుగా పెద్ద ఈరన్న, జోహారాపురం కాశీ, పట్టణ కార్యదర్శిగా ఎన్.రామాంజనేయులు, సహాయ కార్యదర్శిలుగా ఎం.కే.సుంకన్న, శ్రీనువాసులు, ఖాన్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# మా భూముల జోలికి వస్తే ప్రతిఘటిస్తాం

**వెల్దుర్తి, జులై13, ప్రభాతవార్త:**

మా భూముల జోలికి వస్తే ప్రతిఘటిస్తామని పుల్లగుమ్మి గ్రామ రైతులు అన్నారు. మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలోని రైతుల పొలాలను ఏపి రైతు సంఘం జిలా్ల ప్రధాన కార్యదర్శి జి.రామక్రిష్ణ, జిల్లా సహాయకార్యదర్శి ఏ.క్రిష్ణ సందర్శించారు. పుల్లగుమ్మి బాధిత రైతులతో ఆదివారం వారు కలిసి మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐరన్‌ఓర్ కంపెనీ వల్ల నష్టపోయి పొలాలను వారు పరిశీలించారు. ప్రభుత్వం సీతారామయ్యకు ఇచ్చిన మైనింగ్ లీజును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు జనార్థన్, శంకర్, శ్రీనివాసులు, లక్ష్మన్న, రంగస్వామి, శివన్న, పూరిసేటి శివన్న, మెంతు లక్ష్మీన్న, తలారి బాలు తదితరులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తితో నంద్యాల లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు

**– డాక్టర్ రవికృష్ణ – ఘనంగా లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**




**నంద్యాల టెక్కె, 13 జూలై, ప్రభాతవార్త:** గత 55సంవత్సరాలుగా సేవా స్ఫూర్తితో నంద్యాల లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు డా.జి.రవికృష్ణ పేర్కొన్నారు. నంద్యాల లయన్స్‌క్లబ్ 2025-26వ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నంద్యాల పట్టణంలోని బాలాజీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రవికృష్ణ నూతన అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్‌తో పాటు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించగా డాక్టర్ సహదేవుడు క్లబ్‌లో నూతనంగా చేరిన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమానికి ఏవీఆర్. ప్రసాద్, తాతిరెడ్డి తులసిరెడ్డి, అభిరుచి మధు, పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డిలు విశిష్ట అతిథులుగా పాల్గొని సేవా తత్పరతతో, అంకితభావంతో నిస్వార్థంగా నంద్యాల లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఈఏడాది కూడా ప్రజలకు నిరంతరం విస్తృత సేవా కార్యక్రమాలు నూతన కార్యవర్గం నిర్వహించాలని కోరారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ 210దేశాలలో 49వేల క్లబ్‌లలో 14లక్షల మంది సభ్యులతో అంతర్జాతీయ లయన్స్‌క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. నూతన కార్యవర్గంతో కలిసి ఈఏడాది మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈసందర్భంగా అతిథుల చేతుల మీదుగా వైద్యుల దినోత్సవ పురస్కారాలను వైద్యులు జహంగీర్, పెసల అశోక్, పెసల సునీత, మహమ్మద్ రఫీ, క్రాంతి చైతన్య, శైలజలకు అందించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పీవీ.సుధాకర్ రెడ్డి, భవనాశి నాగమహేష్, నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, మామిళ్ల నాగరాజు, ఎంపీవీ.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కార్యచరణకు రోడ్డుమ్యాప్ ప్రకటించాలి

**– ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి**

**కర్నూలు విద్య, జూలై 13, ప్రభాతవార్తః**




నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం దాటినప్పటికి రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కారి ్మక, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యదోరణిని అవలంబిస్తుందని వెంటనే ఉద్యమ కార్యచరణ రోడ్డుమ్యాప్ ప్రకటించాలని జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నందు ఎస్టీయు ఏపీ రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి నాగరాజు, బి వెంకటేశ్వర్లు, బి నాగరాజు తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత ్వ ఏర్పడి సంవత ్సరం కాలం పూర్తి అయినా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన 12వ పిఆర్సీ నియామకం, మధ్యంతర భృతి డిఏలు, సరెండర్ లీవులు, బకాయిలు మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యదోరణిని ప్రదర్శిస్తుందన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, బదిలీలు, పదోన్నతలు పొందిన వారిని వెంటనే రిలీవ్‌చేసి వారి స్థానంలో విద్యావాంలటీర్లను నియమించాలని కేడర్ స్ట్రె ్ంత్‌ను, పొజిషన్ ఐడిలను పూర్తిచేసి జీతాలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత ్వం విడుదల చేసిన మెమో నం.57ను అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయస్థానాల్లో విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

# అపరచాణ్యకుడు ఈ బషీర్

**– ఇంగ్లీషులో పిహెచ్‌డి సాధించిన ఆదర్శపాఠశాల రుద్రవరం ఉపాధ్యాయుని ఘనత**



**కొత్తపల్లె, జూలై 13, ప్రభాతవార్తః**



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా ఇంగ్లీషులో డాక్టర్ అఫ్ ఫిలాసఫి (పిహెచ్‌డి) అవార్డుకు అర్హత సాధించినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. ప్రొఫెసర్ రత్నమణి ఆధ్వర్యంలో ఎంప్లాయింగ్ పీర్ టూ పీర్ లెర్నింగ్ అండ్ రిమోట్ అన్‌లైన్ టీచింగ్ లెర్నింగ్ టూల్స్ టూ ఇంప్రూవ్ రైటింగ్ స్కిల్ ్స అమాంగ్ ద అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ స్టూడెంట్స్ అనే టాపిక్‌పై ఈయన పనిచేశారన్నారు. ఈయన పిహెచ్‌డి ప్రొగ్రామ్ సమయంలో 16 జర్నల్స్‌లో ఇండెక్స్ చేయబడిన పరిశోధన పత్రాలను పరిశీలించారు. ఈయన వివిధ అంతర్జాతీయ సమావేశాల్లో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈయన పిహెచ్‌డి ప్రొగ్రామ్ సమయంలో అనేక మందికి ఇన్‌స్పెర్ అయ్యారని చెప్పవచ్చు. ఈయనను ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, నాయకులు, పురప్రముఖులు అభినందించారు. ఈయనకు రాబోయే భవిష్యత్తు ఉజ్వలభవిత్తుగా ఉండాలని కోరుకున్నారు.

# ఐఐఐటిలో సీటు సాధించిన ఆదర్శపాఠశాల విద్యార్థి సాయితేజ యాదవ్

**–మూడు ప్రతిభా అవార్డు (సైనీస్టార్స్) సాధించిన ఆదర్శ పాఠశాల**

**–సంగేపు నాగేశ్వర్‌రావు**

**రుద్రవరం, జూలై 13, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని రుద్రవరం ఆదర్శపాఠశాలకు చెందిన సాయితేజ యాద్ అనే విద్యార్థిని ఐఐఐటి ఒంగోలులో సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర ్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత విద్యాసంవత ్సరం 2024-25 ఫలితాల్లో 570/6 మార్కులు సాధించి సాయితేజ అనే విద్యార్థి తమప్రతిభను చాటుకున్నారన్నారు. అదేవిధంగా మూడు సైనీఅవార్డు మన పాఠశాలకు దక్కిందన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థి సాయితేజ యాదవ్‌ను ప్రతిభా అవార్డు సాధించిన సంధ్యరాణి, సాంబశివ నాయక్‌ను కూడ ప్రశంసించారన్నారు. భవిష్యత్తులో ఈవిద్యార్థులు మరెన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుతున్నామన్నారు. విద్యార్థ్ ులు ఇంతటి విజయాన్ని సాధించడానికి నిత్యం కృషిచేసిన ప్రొత్సహించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించామన్నారు. ఇలాంటి విద్యార్థి పాఠశాలకే ఆదర్శమని వారు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమాలుకు పాల్పడే ఎంతటీ వారినినైనా వదిలిపెట్టిం : ఏఓ

**: 11 లక్షల ఎరువులు అమ్మకాలు సిజ్**



**ఎమ్మిగనూరు, జూలై 13, ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణం. మండలంలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఎరువుల దుకాణాల నిర్వాహకులు ఎంతటీ వారినైనా వదిలి పెట్టామని వ్యవసాయ అధికారి మాదిరేపల్లె శివ్నశకర్ అన్నారు. ఆదివారం తనిఖీలో నిమిత్తం శ్రీ మల్లికార్జున ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, దాదాపుగా వీ ఫామ్ ఇంక్లుడ్ చేయనందుకు మరియు గోడౌన్స్ ఇంక్లూడ్ చేయనందుకు 10 లక్షలు విలువ చేసే ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేశామన్నారు. అలాగే మారుతీ ఫెర్టిలైజర్స్ నందు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందుకు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ టాలీ కానందుకు దాదాపుగా 42 యూరియా బస్తాలు అమ్మకాలు నిలుపుదల చేశాముని తెలిపారు. ఎమ్మిగనూరు మండల డీలర్లకు తెలిపుతూ ఎవరైనా రైతులకు యూరియాను ఎమ్మార్పీ రేట్ మించి మరియు లింకు పెట్టి రైతులకు అమ్మినచో వారి చట్టపరమైన చర్యలు మరియు లైసెన్స్ క్యాన్సిల్ చేయబడును రేపటినుండి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా రైతులకు ఇవ్వడం జరుగుతుంది రైతులు ఆందోళన చెందవద్దు. యూరియా ఎరువులు రైతులకు పుష్కలంగా ఉన్నాయిని రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దనీ యెమ్మిగనూరు మండల వ్యవసాయ అధికారి శివ శంకర్ తెలిపారు. అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకు మించకుండా అమ్మాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకొని, లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు.

# వెలుగు కార్యాలయంలో వి బి కె ల ఇష్టారాజ్యం

**: వి బి కే లను ఎనకేసుకొని వస్తున ఏపిఎం సూర్యప్రకాశ్..**

**హొళగుంద, జూలై 13, ప్రభాతవార్తః**



వెలుగు కార్యాలయం ఏ బి కె లదే ఇష్ట రాజ్యం చేస్తున్నారని గ్రామస్తులు ఏ బి కె లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికం గా ఆదుకునేందుకు ప్రతి గ్రామంలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేశారు. మహిళలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందన్నారు తప్పు చేసిన వి బి కే లను గ్రూప్ సంఘాలు ప్రశ్నిస్తే వి బి కే లను ఏపిఎం వెనకేసి వస్తున్నారని ఆయా సంఘాలు ఏపీఎంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు హుళగుంద మండలం ఉంటే ఏపీఎం ఎందుకు అంత ప్రేమ అని బదిలీపై వెళ్లి మళ్లీ హుళగుంద మండలానికి రావడంపై కొన్ని అనుమానాలకు దారి తీస్తున్నాయి మండల పొదుపు సంఘాల మహిళలు ఆరోపిస్తున్నారు మండల కేంద్రమైన హుళగుంద లోని 2023 సంవత్సరం లో పారిజాతం అనే పొదుపు మహిళా గ్రూప్ సభ్యులకు శ్రీ నిధి క్రింద 2 లక్షల రూపాయలు రుణాలు మంజూరు కాగా, అందులోని నలుగురు 50 వేలు చొప్పున రుణాలు తీసుకున్నారు. చంద్రమ్మ, వడ్డే పార్వతి తో పాటు మరో ఇద్దరు 18 వాయిదాలతో నెలకు 3 వేలు చొప్పున, నలుగురు 12 వేల రూపాయలు ప్రతి నెల చెల్లిస్తూ 2025 వ సంవత్సరం జూన్ వరకు చెల్లింపులు చేశారు. అయితే సదరు వి ఓ ఏ గత నెల మే వరకు బ్యాంకు ద్వారా వచ్చే డిజిటల్ బిల్లు లు గ్రూప్ సభ్యులకు ఇచ్చి, జూన్ నెలకు సంబంధించిన బ్యాంకు చెల్లింపులు బిల్లు మాత్రం నకిలీ మాన్యూవల్ బిల్లు ( చేత్తో రాసిన బిల్లు) ఇవ్వడంతో అనుమానం వచ్చి విచారించగ అదనంగా ఓ వాయిదా బిల్లు 12000 రూపాయలు స్వాహా చేసినట్లు తెలియడంతో, విఓఏ తో వాగవ్వడం చేసినట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వాలని, సదరు విఓఏ పై చర్యలు తీసుకోవాలని ఏపీఎం సూర్య ప్రకాష్ దృష్టికి తీసుకోవెళ్లిన పట్టించుకోలేదన్నారు. ఈ విషయంపై అవినీతి పై వివరణ కోరిన విలేకర్లపై ఏపీఎం చిందులు పొదుపు మహిళా సంఘం గ్రూప్ సభ్యులు వాయిదాల చెలింపు విషయం లో జరిగిన అవినీతి పై వివరణ కోరేందుకు వెళ్లిన విలేకర్ల పై ఐకేపీ ఏపీఎం సూర్య ప్రకాష్ చిందులు వేశారు అవినీతి జరిగిన విషయం తనకు తెలుసు అని అన్యాయం జరిగిన వారు లిఖిత పూర్వకంగా ఇవ్వకుంటే నేను చర్యలు తీసుకోను అన్నారు. ఒకవేళ మీరు సాక్ష్యాలు తీసుకోని, వ్రాత పూర్వకంగా వ్రాసి ఇస్తే నేను చర్యలు తీసుకుంటా లేదంటే మీ పేపర్ లలో ఏం రాసుకుంటారో రాసుకోండి, మీలాంటి విలేకర్లను ఏంతో మంది ని చూశా, భయపడను అంటూ చిందులు వేశారు విలేకర్లపై చిందులు తొక్కుతూ, దుర్భషలాడిన ఏపీఎం పై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. ప్రజల పట్ల పోరాడే జర్నలిస్టుల పై ఇలాంటి చర్యలు పాల్పడటం విచారకరం అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు సిహెచ్ నాగరాజ్ అన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలి..

**: విద్యుత్ చార్జీలు పై సిపిఐ యం యల్ లిబరేషన్ పోరుబాట**

**ఆలూరు రూరల్, జూలై 13, ప్రభాతవార్తః**



ఆలూరు మండలం పెద్దహుత్తూర్ గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది విద్యుత్ చార్జీలు భారం తగ్గించాలని సిపిఐ యం యల్ లిబరేషన్ జిల్లా నాయకులు బోయ మునిస్వామి .. ప్రజల పైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల పైన ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపింది అంతేకాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని అని చెప్పిన తెలుగుదేశం పార్టీ ఈ రోజున స్మార్ట్ మీటర్లను రంగంలోకి తీసుకువచ్చి స్మార్ట్ మీటర్లను బిగిస్తున్న పరిస్థితి అందరికీ తెలిసిందే సెకి ఒప్పందాన్ని రద్దు చేయమని డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట సరికాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మోసగించవద్దని,రాష్ట్రంలోడబల్‌ఇంజన్ సర్కార్ ప్రభుత్వం కరెంట్ చార్జీల భారాన్ని తొలగించాలని స్మార్ట్ మీటర్లు సాగుతున్న దోపిడీని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉచ్చప్ప సర్వప్ప నారాయణ గంగాధర గాది లింగ నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**: సూపర్ 6 హామీలన్నీ అమలుచేసి తీరుతాం**



**హొళగుంద, జూలై 13, ప్రభాతవార్తః**

సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఈ రోజు హుళగుంద లో 40భూత్ పలు కాలనీల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో పర్యటించడం జరిగిందని సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ అన్నారు ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన హొళగుంద గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ చేసిన ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుగుసుకొని సంబంధిత మై టిడిపి యాప్ నందు నమోదు ప్రక్రియ చేయడం జరిగిందనీ వారు తెలిపారు చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారు అని సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ పేర్కొన్నారు. గ్రామంలో మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాలన పట్ల,స్థానిక నాయకుల పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. పెన్షన్లు సమయానికి ఇస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చారని స్థానికులు నాయకులకు తెలిపారు. 40బూత్ ఇంచార్జ్ లు కుద్లూరు ఆదం షాలి అమన్ షాలి మహాబాషా అల్తాఫ్ సుబాన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# హెచ్ మురవణి లో ఇంటింటికి టిడిపి ..!

**సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ**



**పెద్దకడబూరు, జూలై 13, ప్రభాతవార్త :**

టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ మురళి కృష్ణ నాయుడు గ్రామ టిడిపి అధ్యక్షులు సత్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి టిడిపి సూపర్ పాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి టిడిపి నాయకులు పంపించేశారు తల్లికి వందనం పథకం ఎవరికైనా రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు దశలవారిగా అమలు చేయడం జరుగుతుందన్నారు వచ్చే నాలుగేళ్లలో 100 హామీలను అమలు చేసేందుకు చంద్రబాబు నాయుడుకు చేస్తున్నారని ప్రజలకు వివరించారు వివిధ కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసయ్య శివ చెన్నకేశవ శ్రీనివాసులు చంటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# అనార్ధులకు సియం సహాయ నిది కొండంత అండ

**నంద్యాల, జూలై 13,ప్రభాతవార్తప్రతినిధి :**



ముఖ్యమంత్రి సహాయ నిది అనార్థులకు కొండంత అండగా నిలుస్తున్నదని తెలుగు దేశం పార్టి కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్‌అన్నారు. అదివారము నంద్యాల తెలుగు దేశం పార్టి కార్యాలయంలో ముఖ్యమంత్రి నిద నిది చెక్కులకింద రూ 44591 విలేవ చేసే చెక్కులను అయన పంపిణీ చేశారు ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అన్నార్థులకు చేస్తున్న సపయం వారికి కొండంత అడంగా నిలుస్తున్నాదని చెప్పారు. ముఖ్యంగ పేద వారికి సియం సహాయం నిది చాలా ప్రయోజనము కలుగ చేస్తున్నదని అయన చెప్పారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా ఉదారత చాటిన బృందం

**తుగ్గలి,జూలై 13,ప్రభాతవార్త:**



వారంత చిన్ననాటి స్నేహితులు..కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు.పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు ఆనారోగ్యంతో ఆకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు.ఎలాగైనన స్నేతుని కుటుం బానికి అండగా నిలవాలి సంకల్పించుకొని స్నేహ బృందం చేయి చేయికలిపి చేత నైనంత చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రడు భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెలితే మండల పరిధిలోని మారెళ్ళ గ్రామానికి చెందిన తలారి రాముడు క్యాన్సర్ వ్యాధితో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. 1998-99లో పాఠశాలలో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రుందరు కలిసి రూ.64 వేలను సేకరించిన నగదును మృతుడు రాముడు భార్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానన్, హాస్టల్ వార్డెన్ రమేష్, కౌలుట్ల, ఆర్.బి.రామాంజి, సూర్యప్రకాష్, పాల్గొన్నారు. మానవతా దృక్పతంతో మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులను గ్రామస్తులు అభినంధించారు.

# గుండెపోటుతో సెక్యూరిటీ గార్డు మృతి

**ఆస్పరి,జూలై 13,ప్రభాతవార్త:**



ఆస్పరి మండల కేంద్రంలోని గాలి మొరల క్యాంపులో సెక్యూరిటి గార్డుగా ఉద్యోగం చేస్తున్న చక్రాల శ్రీనువాసులు(35)గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. గత రాత్రి హాఠాత్తుగా శ్రీనువాసులు గుండెపోటుకు గురి కావడంతో చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించగా పరిస్థితి విసమంగా ఉండంతో కర్నూలుకు వెళ్ళాలని సూచించగా కర్నూలుకు వెళుతు మార్గమధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# డీవైఎఫ్ఐ ఇల్లా ఉపాధ్యక్షుడిగా మైన

**– జిల్లా కమిటీ సభ్యులుగా గోవర్ధన్**

**ఆలూరు, జూలై13, ప్రభాతవార్త;**




కర్నూలులో జరిగిన డీవైఎఫ్ఐ జిల్లా 19వ మహాసభల్లో డీవైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో డీవైఎఫ్ఐ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శిగా పనిచేస్తున్న మైనను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ప్రాంతీయ అధ్యక్షులుగా పనిచేస్తున్న గోవర్ధన్‌ను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నియ్యారు. ఈ సందర్భంగా మైనా, గోవర్ధన్‌లు మాట్లాడుతూ సమాజం మారాలంటే యువత శక్తి చాలా అవసరమని, ఆ శక్తిని డీవైఎఫ్ఐ సరైన రీతిలో నడిపిస్తుందన్నారు. ఇప్పుడున్న కాలంలో రాజకీయ నాయకులు యువతను సమస్యల మీద ఆలోచించకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డీవైఎఫ్ఐ నిరుద్యోగ సమస్యలపై స్థానిక సంస్థలపై, సమాజంలో జరుగుతున్న వివక్షలకు వ్యతిరేకంగా యువతను ఐక్యం చేసి పోరాడేందుకు సిద్ధం చేస్తుందన్నరు. తమ ఎంపిక కారణమైన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబేద్కర్ గురుకులాలు విద్యార్థులకు ఓ వరం



**నందికొట్కూరు,జూలై 13,ప్రభాతవార్త:**

విద్యర్థుల ఉజ్వల భవిషత్తుకు డాక్టర్.బి.ఆర్. ఐఐటి నీట్ అకాడమి కళాశాలలు ఒక వరం లాంటిదని చిన్నటేకూరు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ డైరెక్టర్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరప్ప అన్నారు. ఆదివారం నందికొట్కూరు మండల పరిధిలోని వడ్డెమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.జస్వంత్ 10వ తరగతిలో అత్యధిక మార్కులతో గురుకుల కళాశాలలో ఎంపిసీ సీటు సాధించుకు ఆయన అభినంధించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గురుకుల కళాశాలలో క్రమశిక్షణ మరియు అంకితభావంతో భోధించే ఉపాధ్యాయులు ఉండడంతో అధ్బుత ఫలితాలు సాధిస్తున్నామని, అలాగే విద్యార్థులు అందరూ కష్టపడి చదివి నీట్ మరియు ఐఐటిలో సీట్లు సాధించాలని ఆయన తెలిపారు.అంతే కాక మెయిన్స్‌లో గతంలో 45సీట్లు సాధించామని, ప్రైవేట్,కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా నిలిచామన్నారు. అనంతరం మంచి మార్కులు సాధించిన జస్వంత్‌కు గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఉద్యమం

**చాగలమర్రి, జూలై 13, ప్రభాతవార్తః**




ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తుందని వెంటనే ఆర్థికపరమైన టువంటి వాటిని నేరవేర్చాలని లేనట్లయితే దశలవారి ఉద్యమంచేపడతామని ఎస్టీయు అదనపు ప్రధాన కార్యదర్శి పి శివశంకర్ తెలిపారు. కాకినాడలోజరిగిన ఎస్టీయురా ష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయి మాట్లాడుతూ ఎన్నికల్లో ఉదో ్యగ, ఉపా ధ్యాయులకు, కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిల మేరకు 4 విడతల డిఏ, 11, పిఆర్సీ బకాయిలుచెలి ంచి 12వ పిఆర్సీని అమలుచేయాలని డిమాండ్ చేశారు. సరెండర్ లీవ్‌బకాయిలను చెల్ ్లంచాలని, గత డిఏ బకాయిలను సిపిఎస్ వారికి జయచేయలేదని వెంటనే వాటిని జమ చేయాలన్నారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అంతర్‌జిల్లా బదిలీలకు అనుమతులివ్వాలన్నారు. ప్రభుత్వం మారినా కూడ ఉపాధ్యాయులపై బోధనేతర పనులపై ఒత్తిడి తగ్గించకపోగా పనిభారం ఇంకా ఎక్కువ అవుతుందని వీటి వల్ల బోధన కుంటుపడుతుందని పనిభారం తగ్గించాలని కోరారు. రాష్ట్ర ఎస్టీయు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,జులై13,ప్రభాతవార ్త :**



లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# శ్మశాన వాటికను పరిశీలించిన టిడిపి నాయకులు

**కొలిమిగుండ్ల, జూలై 13, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు వీఆర్ లక్ష్మిరెడ్డి అధ్వర్యంలో ముస్లీంలతో కలిసి శ్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్బంగా ముస్లీంలతో మాట్లాడుతూ శ్మశాన వాటికకు త్వరగా శ్మశాన వాటికకు రస్తా మరియు భూమి చదును చేయిసా ్తనని ఈసందర్బంగా వారికి హామిఇచా ్చరు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు టి వెంకటమల్లారెడ్డి, పెద్దిరెడ్డి, సర ్పంచ్ శివశంకర్, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, టి ఓబులేసు, ఎంపిటిసి పెద్దన్న పాల్గొన్నారు.

# బస్టాండ్ కాదది..నేరేళ్ల పళ్ల స్టాండ్..!

- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..
- పళ్ల వ్యాపారులతో నిండిపోతున్న బస్టాండ్
- బస్టాండ్‌లోకి బస్సులు వచ్చేందుకు వీలుకాని పరిస్థితి..
- పట్టించుకోని అధికారులు..

**కోసిగి, జూలై 13, ప్రభాతవార్త**

బస్సులను నిలిపేందుకు ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో వ్యాపారాలు చేస్తుండడంతో అది కాస్త సంత మార్కెట్‌ను తలపిస్తోంది.. కోసిగిలో ఉన్న బస్టాండ్‌లో నల్లనేరేడు పండ్లు అమ్ముకునే వ్యాపారులతో ప్రతిరోజు ఉదయం కిక్కిరిసి పోతోంది.. దీంతో బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేందుకు అవకాశమే లేకుండా పోతోంది..ముఖ్యంగా బస్టాండ్ నందు వ్యాపారం కోసం వచ్చిన ద్విచక్ర వాహనాలతో నిండిపోవడం జరుగుతోంది..బస్సులు లోపలికి వచ్చేందుకు వాహనాలను అడ్డంగా ఉంచుతుండడంతో అటు ప్రయాణికులు ఇటు బస్సులు నిలిపేందుకు చోటు లేకుండా పోతోంది.. ఒకవేళ బస్సు హారన్ కొడితే వాహనాలని తీయకపోవడమే కాకుండా బస్సు డ్రైవర్‌పైనే చిందులు తొక్కుతున్నారు.. బస్టాండ్‌లో కూర్చోడానికి కూడా ప్రయాణికులకు అవకాశమే లేకుండా పోతోంది..ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రయాణికులపైకి దూసుకుపోతున్నారు..గతంలో ఓసారి నల్లనేరేడు పళ్లను తొక్కి ఒక వృద్ధుడు కిందపడడంతో కాళ్లు విరిగిపోయాయి..ఉదయం 6.30 గంటల నుండి 9 గంటల వరకు బస్టాండ్ అంతా ఈ వ్యాపారులతోనే కిక్కిరిసి ఉంటుంది.. వ్యాపారం చేసుకున్న తరువాత బస్టాండ్ అంతా అపరిశుభ్రంగా నెలకుంటుంది..వాహనాలు బస్టాండ్ లో నిలిచి ఉండడంతో కొన్నికర్ణాటక బస్సులు బస్టాండ్ బయటనే నిలుస్తు అలాగే వెళ్తుండడంతో ప్రయాణికులకు బస్సులు మిస్ అవుతున్నాయి.. దీంతో గంటల తరబడి వేరే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.. ఇక కూర్చోడానికి వీలులేకుండా బస్టాండ్‌ను వ్యాపారులే ఆక్రమిస్తుండడంలో చేసేది లేక ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు.. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి బస్టాండ్‌ను సంతమార్కెట్ చేస్తున్న వారిని నివారించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు..





# సుపరిపాలన చంద్రబాబుకే సాధ్యం -ఎమ్మెల్యే కేఈ

**తుగ్గలి, జూలై 13, ప్రభాతవార్త:**

సుపరిపాలన అంటే ఎలా ఉండాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆదర్శంగా చేసి చూపుతుందని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. ఆధివారం మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో స్తానిక టిడిపి సీనియర్ నాయకుడు వెంకటస్వామి,మాజీ ఎంపిపి చంద్రన్న,పార్టీ సాధికార రాష్ట్ర సభ్యులు వీరశైవ లింగాయత్ బాదాడకౌశిక్,బాదాడ కార్తీక్‌ల సమక్షంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమంలో రెండు కళ్ళుగా సాగుతుందన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీలో బస్సులో ఉచిత ప్రయాణం కల్పించనున్నామని, తల్లికి వందనం ఎంత మంది ఉంటే అంతమంది తల్లుల ఖాతాలో డబ్బులు వేయడం జరిగిందని, త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ అంధించడం జరుగుతుందన్నారు. రానున్న నాలుగు ఏళ్ళలో మరింత అభివృద్ది సంక్షేమము అంధిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడుచౌదరి, ఉప్పర్లపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు అప్పవేణు, మీదే వెంకటేష్,రైతు సంఘం నాయకులు మనోహార్‌చౌదరి,మాజీ ఎంపిపి గురుస్వామి,చక్రపాణి, ఎస్టీసెల్ నాయకుడు రాముకనాయక్, బీసిసెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణుడు,బాలన్న,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకప్ప, గోవిందు, మధు, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం..!

: పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.. టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి



**పెద్దకడబూరు జూలై 13 ప్రభాతవార్త :**

ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం మండల పరిధిలో హనుమాపురం గ్రామంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శశిరేఖ మండల కన్వీనర్ బసలదొడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొగ్గుల ఏసేపు లతో కలిసి పాల్గొన్నారు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పింఛన్లు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ తల్లికి వందనం తదితర ముఖ్యమైన పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు వైసిపి నాయకులు చెప్పే మాటలు ప్రజలను నమ్మొద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కి కూడా పెద్దపీట వేస్తున్నారు అన్నారు ప్రతి ఇంట్లో చదువుకున్న ప్రతి పిల్లోడికి తల్లికి వందనం డబ్బులు ఇవ్వడం జరిగిందని ఇంకా ఎవరికైనా డబ్బులు రాకపోతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప క్లస్టర్ ఇంచార్జ్ మురళీకృష్ణ నాయుడు హనుమపురం టిడిపి నాయకులు ఈరన్న రంగన్న ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు

# రాఘవేంద్రరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక

- కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం
- అండగా ఉంటానని ఇన్‌చార్జి హామీ



**మంత్రాలయం, జూలై13, ప్రభాతవార్త;**

మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆదివారం టీడీపీలో చేరారు. టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్ననరు. గ్రామానికి చెందిన కమ్మరి ఉరుకుందు, నరసింహులు, నారాయణ, వీరేష్, చిన్నభీమన్నతో పాటు సుమారు 50 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి .వీరికి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి హామీ ఇచ్చారు. టీడీపీ పార్టీ చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మెచ్చి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, నారాయణ, వీరేష్, ఆచార్, నరేష్, మూసన్న, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతి తీరని లోటు

**నంద్యాల, జూలై 13, ప్రభాతవార్తప్రతినిది :**



సనినటు కోటా శ్రీనివాసరావు మృతి సనీ పరిశ్రమకు తీరని లోటని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. అదివారము సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి చెందాడు ఈ వార్త విన్న మంత్రి బిసి కోట మృతికి సంతాపము ప్రకటించారు. వైవిద్య భరితమైన నటనతో ప్రతి నాయకుడిగా క్యారెక్టరు అరిస్టుగా కమోడియన్‌గా తెలుగు తెరపై ఎన్నో మరపురాని పాత్రలు పోషించిన గొప్ప నటుడు కోటశ్రీనివాసరావన్నారు. 1999లో బిజెపి తరుపున విజయవాడ పశ్చిమ నియోజక వర్గం నుంచి ఎమ్మెయల్‌గా గెలిచి ప్రజలకు సేవలు అందించిన మంచి రాజకీయ నాయకుడని చెప్పారు. సామాజిక బాద్యతగా రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పాల్గొంటూ ప్రజల్లో రోడ్డు ప్రమాదాలపై అవగామన కల్పించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి కోట అన్నారు.కోటా శ్రీనివాసరావు కుటుంబానికి తన గ్రాడ సానుభూతిని తెలిపి అయన అత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని చెప్పారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**ఆదోని జూలై 13 ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ దేయమని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోనీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం భాగంగా ఇస్వి గ్రామంలో సందర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి, అలానే టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివర ణఉచిత విద్య, ఆరోగ్య సేవలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత పథకాలు మరియు గృహ నిర్మాణ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం ప్రజల నుండి వచ్చిన ప్రశ్నలకు సమాధానమిచ్చి, వారి సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుంది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలను వివరించడం మా బాధ్యత. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి అన్నగారు, రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రంగస్వామి నాయుడు, గుడిసె కృష్ణమ్మ, రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, మారుతి నాయుడు, బసవరాజు, ఆదిశేషు రెడ్డి, రామకృష్ణ, అల్తాఫ్, లక్ష్మీనారాయణ, దిబ్బనకల్ లక్ష్మన్న, అయ్యన్న, బసన్న, శరణప్ప, పర్వ, రాజేశ్వరి, శాదిక బేగం, శ్రీదేవి, అంజి, వీరేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు

# ఆత్మకూరు పోలీసు సబ్‌డివిజన్‌లో.. కార్డెన్‌సెర్చ్

- : 44 మోటర్ సైకిళ్లు, 2 ఆటోలు, 60క్వాటర్ బాటిళ్లు, 7 బీరు సీసాలు స్వాదీనం
- : శాంతి భద్రతాలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు
- : సీసీ కెమెరాల నిఘాలో పోలీసుల సేవలు
- : జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాలతో కార్డెన్‌సెర్చ్
- : ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్





**ఆత్మకూరు, జూలై13, ప్రభాతవార్త:**

చట్ట వ్యతిరేక ఆసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు తెల్లవారు జామున పోలీసు సబ్ డివిజన్ పరిధిలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో వివిద రకాల వాహనాలకు సరైన దృవపత్రాలు లేకపోవడంతో 44 మోటర్ సైకిళ్లు, 2 ఆటోలు, స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారి దగ్గర 60క్వాటర్ బాటిళ్లు, 7 బీరు సీసాలను స్వాదీనం చేసుకున్నారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నేరనియంత్రణలో చేపట్టే విదంగా సబ్ డివిజన్ పరిధిలో నందికొట్కూరు, పాములపాడు, ఆత్మకూరు, ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంల కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన దృవపత్రాలు లేని పది మోటర్ సైకిళ్లు, 14 క్వాటర్ బాటిలు స్వాదీనం చేసుకోని గ్రామస్తులకు శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. ఆత్మకూరు రూరల్ సర్కిల్ పరిధిలో సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని జూటూరు గ్రామంలో కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ సరైన దృవపత్రాలు లేని 9మోటర్ సైకిళ్లు, 31 క్వాటర్ బాటిళ్లు స్వాదీనం చేసుకోని గ్రామ ప్రజలకు శాంతిభద్రతాలపై నేర నియంత్రనపై సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణతో పాటు మండ్లెం గ్రామంలో జూపాడుబంగ్లా మండల కేంద్రంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి సరైన రికార్డులు లేని 15 ద్విచక్ర వాహనాలను, 180 మీ.లీ 7బీరు సీసాలు మొత్తం 22 మద్యం బాటిళ్లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నందికొట్కూరు అర్బన్ సిఐ ప్రవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించి రికార్డులు లేని దృవపత్రాలను గుర్తించి 10 బైక్‌లు, 2ఆటోలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. రౌడిషీటర్లు, అనుమతులు, నేర చరిత్ర కలిగిన ఇళ్ళను క్షుణంగా తనిఖీ చేసి గ్రామ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విదంగా కార్డెన్ సెర్చ్ కొనసాగించారు. అనుమనితుల వేలిముద్రలు, మొబైల్, సిస్టిమ్, డివైస్ ద్వారా పరిశీలించారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. రౌడిషీటర్లు, ట్రబుల్ మాంగ్లరులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సైబర్ నేరాలు, పోక్సోచట్టం, చైల్డ్ మ్యారేజి, మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, శక్తియాప్ ప్రయోజనాలు, పోలీసుల సేవలపై వివరించారు. నేర నియంత్రణ కోసం చేపట్టిన ఆపరేషన్‌లో పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పెద్దఎత్తున్న నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు ఏవైన సమస్యలు వస్తే చిన్నచిన్న విషయాలకు ఘర్షణ పడకుండా రక్షక భటుల దగ్గరకు వచ్చి సమస్యను పరిష్కరించుకునే విదంగా ప్రజలు అవగాహన కల్పించుకోవాలన్నారు. సీసీ కెమెరాలు, పోలీసుల నిఘా నీడలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసే విదంగా సేవలు కొనసాగిస్తున్నామని కొనియడారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రలజకు విస్తృతంగా పోలీసు సేవలు అందించే విదంగా డిఎస్పీ రామాంజి నాయక్ అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే విరుపాక్షి



**దేవనకొండ, జూలై13, ప్రభాతవార్త;**

మోసపూరిత వాగ్ధానాలతో గద్దెనెక్కిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తుందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి విమర్శించారు. మండలకేంద్రమైన దేవనకొండలోని మూగితాత దర్గా కమ్యూనిటీ భవనంలో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ మండల విస్తృతస్థాయి సమావేశం వైసీపీ మండల కన్వీనర్ జెడ్పీటీసీ కిట్టు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా స్థానిక బస్టాండు సమీపంలో బీఆర్ అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామలను అమలు చేయకుండా మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని చెప్పారు. అధికారంలోకి రాగానే వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్యకర్తలపై దాడులు, కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలు మోసం చేస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి టీడీపీ ప్రభుత్వాన్ని నిలదీసేధోరణిలో ఆందోళన కార్యక్రమాలకు చేపడుతుంటే ఆంక్షలు విధించడం తగదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలకి పేర్లు మార్చి తల్లికి వందనం రూ.15 వేలు అని చెప్పి రూ.13 వేలు ఇస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి గాలికి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోందన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు, హంపిరెడ్డి, నారాయణరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, రాజారెడ్డి, నరసింహయ్యస్వామి, యూసుఫ్‌బాషా, కబీర్, మండల కోఆప్షన్ సభ్యులు జుబేర్, ఎంపీటీసీలు తపాల శ్రీనివాసులు, నామాల శ్రీనివాసులు, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు చంద్రన్న, ఆనంద్, ఎల్.కె.శ్రీనివాసులు, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, తిరుమలేష్‌నాయుడు, రాజు పాల్గొన్నారు.

# గల్లంతైన యువకుల మృతదేహాలు లభ్యం

- మూడు మృతదేహాలు వెలికితీత
- డీయస్పీ ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో వెలికితీత



**మంత్రాలయం, జూలై13, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శనివారం తుంగబద్ర నదిలో ముగ్గురు యువకులు గల్లంతైన ఘటనలో ఆదివారం మూడు మృతదేహాలు లభ్యమయ్యాయి. డీఎస్పీ ఉపేంద్రబాబు, సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, సీఐ రామాంజనేయులు, ఎస్ఐ శివాంజల్, సర్పంచ్ భీమయ్య గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా యువకులు గల్లంతు అయిన స్థలంలోనే సచిన్, ప్రమోద్, అజిత్ మృతదేహాలను వెలికితీశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం, గజ ఈతగాళ్లతో గాలింపు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఏపీ రెసిడెన్సీయల్ బాలికల స్కూల్ ని ఆకస్మిక తనిఖీ

: పాఠాశాలలో విద్యా బోధన, భోజన, మోలిక సదుపాయల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎంపీ



**కర్నూలు జులై13, ప్రభాతవార్త ప్రతినిధి:**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసిలోని ఏపీ రెసిడెన్సీయల్ బాలికల స్కూల్ ని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు... పాఠాశాలలో విద్యా బోధన, భోజన మరియు మోలిక సదుపాయలు, పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రిన్సిపల్ సామ్రాజ్యం తో సమ్మవేశమైన ఎంపీ పాఠాశాలలోని పలు అంశాల పై చర్చించారు... ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సామ్రాజ్యం పాఠాశాలలో తాగు నీటి సమస్య ఉందని ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, 7, 9 వ తరగతులకు తెలుగు, బయాలజీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని ఆ సబ్జెక్టులకు టీచర్లను నియమించడం తో పాటు పాఠశాలలో రోడ్లు, వీధి లైట్లను ఏర్పాటు చేయాలని ఎంపీనీ కోరగా, దీని పై స్పందించిన ఆయన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు...

# సంక్షేమ పథకాల సాధన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్



**ఆలూరు, జూలై13, ప్రభాతవార్త;** రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తూ సుపరిపాలన అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రమైన ఆలూరు, మండలంలోని హుళేబీడు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. సంక్షేమ పథకాల సాధన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్, నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ నాయకున్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లె. జూలై 13, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని ఈద్గా నగర్ కాలనీకిచెందిన వైఎసా ్సర్‌సీపీ నాయకులు గౌండా కంబగిరి మోకాలు అపరేషన్ చికిత్స చేయించుకొని డిశ్చార్జ్ కావడంతో విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గౌండ కంబగిరి స్వగ్రామానికి వెళ్లి ఆతని ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈయన వెంట వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, కటికవాని కుంట మోహన్‌రెడ్డి, కాంట్రాక్టర్ కంబగిరి తదితరులు పాల్గొన్నారు.